క్లుప్తంగా

జీవన నైపుణ్యాలపై శిక్షణ

ఇందల్వాయి : ఇందల్వాయి కేజీబీవీలో మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జీవన నైపుణ్యాలు అనే అంశంపై శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏఆర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, సైకాలజిస్ట్ సునిత మాట్లాడుతూ.. విద్యార్థులు భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కేజీబీవీ ప్రత్యేకాధికారి వర్ష, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శోభ, డీహెచ్ఈడబ్ల్యూ మిషన్ కో ఆర్డినేటర్ స్వప్న, జనరల్ స్పెషలిస్ట్ కవిత పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం వివేకానంద



నిజామాబాద్ సిటీ : స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి, ఆదర్శమని ప్రముఖ వక్త ఎస్ఎన్ చారి అన్నారు. శుక్రవారం శివాజీనగర్ రామకృష్ణ విద్యానికేతనంలో వివేకానంద స్వామి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం జిల్లాస్థాయి ఉపన్యాస పోటీల్లో విజేతలకు వివేకానంద బహుమతులను అందజేశారు. ప్రముఖ న్యాయవాది కృష్ణ యాదవ్, యోగా రామచంద్రం, సంఘ సేవకుడు ప్రమోద్, వేద పండితులు జనగామ చంద్రశేఖర శర్మ, శ్రీనివాసచారి, శశిరేఖ, మాధురి, మధుసూదనచారి తదితరులు పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు



నిజామాబాద్ సిటీ: దేవాదాయ, ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం గాజులపేట్‌లోని బ్రహ్మపురి శ్రీ బడారాంమఠ్, సారంగపూర్ హనుమాన్ దేవాలయాల హుండీలను లెక్కించినట్లు దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ కమల, ఈవో వేణు తెలిపారు. బడారాంమఠ్‌లో రూ.11,327, హనుమాన్ ఆలయంలో రూ.66,197 ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. భక్తులు రాంచందర్, గంగారెడ్డి, నరేశ్, సాగర్, అర్చకులు బ్రహ్మేశ్వర్, శ్రీనివాసాచార్యులు, శశికుమార్, రాందాసి, జూనియర్ అసిస్టెంట్ ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని హమాల్‌వాడిలో నివాసం ఉంటున్న చందా అనే మహిళకు శ్రీలక్ష్మి చేయూత సేవా సమితి సభ్యులు ఆర్థికసాయం చేశారు. ఆమె ఖానాపూర్ చౌరస్తాలో హోటల్ నడుపుకోవడానికి గ్యాస్ స్టవ్, టేబుల్, ఇతర సామగ్రి కావాలని అడగ్గా.. సమితి సభ్యులు రూ.ఐదు వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వంగల రమణాచారి, సిహెచ్ భూషణ్‌చారి, లక్ష్మణ్, ధీరజ్ అగర్వాల్, శ్యామ్ కుమార్ పాల్గొన్నారు.

రేపు పుస్తకావిష్కరణ

నిజామాబాద్‌నాగారం : ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు రచించిన మన శ్యాంతి కోవెల (సాంఘిక నవల) పుస్తకావిష్కరణ ఆదివారం వంశీ ఇంటర్నేషనల్ హోటల్ జరగనుంది. ఈ కార్యక్రమానికి కవులు, రచయితలు హాజరై విజయవంతం చేయాలని సాయిబాబు కోరారు.

కేంద్ర పథకాలను ఇంటింటికి చేర్చాలి



మాక్లూర్: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి చేరేలా చూడాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలదేనని బీజేపీ జిల్లా కార్యదర్శి గంగోనే సంతోష్ అన్నారు. శుక్రవారం మాదాపూర్ పార్టీ కార్యాలయంలో జరిగిన 'పల్లెకు పోదాం' కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి గెలుపునకు తమవంతుగా కృషి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ఇప్పటి నుండే ప్రతి బీజేపీ కార్యకర్త ప్రణాళికబద్ధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి చెప్పాలన్నారు. అర్హులైన వారందరికి దగ్గరుండి దరఖాస్తు చేయించాలన్నారు.

రోడ్డు మూసివేత

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి రెండో రైల్వే గేటు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనుల కారణంగా 45 రోజుల పాటు రోడ్డును మూసి వేస్తున్నట్లు రైల్వే అధికారులు శుక్రవారం తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుమతితో రోడ్డును మూసి వేస్తున్నట్లు చెప్పారు. ఆర్మూర్ పట్టణం నుంచి జక్రాన్‌పల్లి మండలం, హైదరాబాద్‌కు రాకపోకలు సాగించే వాహనదారులు ప్రత్యామ్నయంగా గోవింద్‌పేట్ మార్గంలో గల బైపాస్‌పై నుంచి ప్రయాణం సాగించాలని సూచించారు.

అధ్వానంగా అంతర్గత రోడ్లు

- మహాలక్ష్మీనగర్, బ్యాంక్ కాలనీల్లో కంకర తేలిన వైనం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



బ్యాంక్ కాలనీలో అధ్వానంగా ఉన్న రోడ్డు



మహాలక్ష్మీనగర్ కాలనీలో..

నిజామాబాద్ సిటీ : నగరంలో అంతర్గత రోడ్లు అధ్వానంగా మారాయి. 4వ డివిజన్ పరిధిలోని మహాలక్ష్మీనగర్, బ్యాంక్‌కాలనీలో రోడ్లు కంకర తేలి, గుంతలమయంగా మారడంతో కాలనీవాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో ప్రధానరోడ్లు ఒకటి రెండు బాగున్నా.. ఇంటర్నల్ రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. దీంతో ఈ రోడ్లపై రాకపోకలు సాగించడానికి ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. మహాలక్ష్మీనగర్‌లో రోడ్డు నంబర్ 2, 3, 4, బ్యాంక్‌కాలనీలో రోడ్డు నంబర్ 1, 2, 3, 4, 5లో దారులు గుంతలమయంగా మారాయి. రోడ్లు బాగు చేయాలని అనేకసార్లు మున్సిపల్ అధికారులకు వినతులు ఇచ్చినా ఏళ్లుగా సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు మారుతున్నా సమస్య మాత్రం అలాగే ఉంటోందని కాలనీవాసులు అంటున్నారు. ఇక వర్షాకాలంలో రోడ్డుపై ఉన్న గుంతల్లో నీరు నిలిచి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. కొత్త రోడ్లకు నిధులు మంజూరు చేయాలని, లేకపోతే కనీసం గుంతలైనా పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

నడుము నొప్పి వస్తోంది



కాలనీలో అంతర్గత రోడ్లు అధ్వానంగా మారాయి. ఆ రోడ్లపై బైక్ నడుపుతుంటే నడుము నొప్పులు వస్తున్నాయి. గుంతలు గమనించక చాలా మంది ప్రమాదాల బారిన పడుతున్నారు. కాలనీలో ప్రధాన రోడ్లపై గుంతలు, ఇంటర్నల్ రోడ్లు అధ్వానంగా ఉండటంతో ఆటోలు కాలనీ లోపలకు రావటంలేదు. అధికారులు స్పందించి రోడ్లను బాగు చేయించాలి.

– లక్ష్మణ్‌రావు, మహాలక్ష్మీనగర్ కాలనీ

కంకర తేలింది..



కాలనీలో రోడ్లపై కంకర తేలడంతో వాహనాలు నడపలేని స్థితి నెలకొని ఉంది. హనుమాన్ ఆలయం రోడ్డులో యూజీడీ పనులు చేసి మ్యాన్‌హోల్ వద్ద రోడ్డును సక్రమంగా వేయలేదు. అలాగే కాలనీల్లో ఎన్నో ఏళ్ల క్రితం వేసిన రోడ్డుపై ప్రస్తుతం కంకర తేలడంతో చాలా ఇబ్బంది పడుతున్నాం. రాత్రివేళలో రాకపోకలకు తీవ్రంగా ఇబ్బందిగా ఉంది. అధికారులు ఇంటర్నల్ రోడ్లు వేయాలి. – నరేందర్, మహాలక్ష్మీనగర్ కాలనీ

బాధ్యతలు స్వీకరించిన ప్రత్యేకాధికారులు



న్యాల్‌కల్‌లో బాధ్యతలు స్వీకరిస్తున్న తహసీల్దార్ ఖాజా కుతుబుద్దీన్



సీతాయిపేట్‌లో ఎంపీడీవో లక్ష్మణ్

మోపాల్ : గ్రామ పంచాయతీ పాలకవర్గాల గడువు ముగియడంతో మండలంలోని 21 జీపీల్లో శుక్రవారం ప్రత్యేకాధికారులు బాధ్యతలు స్వీకరించారు. మోపాల్, కంజర్ ప్రత్యేకాధికారిగా ఎంపీడీవో లింగం, న్యాల్‌కల్, సిర్‌పూర్ గ్రామాలకు తహసీల్దార్ ఖాజా ఖుద్బుద్దీన్, బాడ్సి, సింగంపల్లిలకు డిప్యూటీ తహసీల్దార్ మునీరుద్దీన్ బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బంది, కార్మికులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు.

ఇందల్వాయి : మండలంలోని పలు గ్రామాలను శుక్రవారం ప్రత్యేకాధికారులు సందర్శించి సిబ్బందితో సమావేశాలు నిర్వహించారు. ఇందల్వాయిలో ఎఫ్ఆర్‌వో రవి మోహన్ భట్ మాట్లాడారు. తహసీల్దార్ వెంకట్‌రావు, అసిస్టెంట్ స్టాటిస్టిక్స్ అధికారి రాజీవ్, పంచాయతీ రాజ్ ఏఈ కిషన్, పశు వైద్య అధికారులు తిరుపతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శోభ తమకు కేటాయించిన గ్రామ పంచాయతీలను సందర్శించారు.

ధర్పల్లి : మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రత్యేకాధికారులు బాధ్యతలు స్వీకరించారు. వారికి మాజీ సర్పంచ్‌లతో పాటు పంచాయతీ సిబ్బంది స్వాగతం పలికారు.



గౌరారంలో ఎఫ్ఆర్‌వో రవిమోహన్‌భట్ ..

నిజామాబాద్ రూరల్ : మండలంలోని గుండారం స్పెషల్ ఆఫీసర్‌గా తహసీల్దార్ అనురుద్ బాధ్యతలు చేపట్టారు. ఆయన మట్లాడుతూ.. గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

డిచ్‌పల్లి : డిచ్‌పల్లి మండలంలోని 34 గ్రామ పంచాయతీలకు ప్రత్యేకాధికారుల (స్పెషల్ ఆఫీసర్స్)ను నియమించినట్లు ఎంపీడీవో టీవీఎస్ గోపిబాబు తెలిపారు. తమకు కేటాయించిన గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అధికారులు స్పెషల్ ఆఫీసర్లుగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.



గుండారంలో తహసీల్దార్ అనురుద్



డిచ్‌పల్లి మండలం ఘన్‌పూర్‌లో ఎంపీడీవో గోపి

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

మోపాల్ : నగరశివారులోని బోర్గాం(పి)లోగల శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయం మూడో వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఈగ సంజీవ్‌రెడ్డి, ఈగ పరివారం ఆధ్వర్యంలో ఉదయం నుంచే స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. అలాగే ఆర్చరీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఈగ సంజీవ్‌రెడ్డిని సన్మానించారు. సంజీవ్‌రెడ్డి కుమార్తె జన్మదినం సందర్భంగా బ్రాహ్మణులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. సభ్యులు గోపాల్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, గంగారెడ్డి, పోతరెడ్డి, గిరిధర్‌రెడ్డి, రణవీర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సాయిరెడ్డి, శేఖర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, అబ్బారెడ్డి, భాస్కర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా వీడ్కోలు సమావేశం



డిచ్‌పల్లిలోని మోడల్ స్కూల్/ కాలేజీలో శుక్రవారం ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు ఫస్టియర్ విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల డ్యాన్సులు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రిన్సిపాల్ గణేష్‌కుమార్ మాట్లాడుతూ.. పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించాలని సూచించారు. – డిచ్‌పల్లి



విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు



విద్యార్థులకు పరీక్షలు చేస్తున్న సిబ్బంది

డిచ్‌పల్లి : మండలంలోని ధర్మారం(బి)లో గల మహాత్మా జ్యోతి బాపూలే బీసీ గురుకుల పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. 'ఎనిమియా ముక్త్ భారత్' కార్యక్రమంలో భాగంగా ఆర్‌బీఎస్‌కే వైద్యబృందం ఆధ్వర్యంలో ఈ పరీక్షలు చేశారు. 8, 9, 10వ తరగతి విద్యార్థులతో పాటు ఇంటర్ విద్యార్థులకు రోజు 100 మందికి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి నెలనెలా ఐరన్ మాత్రలు పంపిణీ చేస్తున్నారు. వైద్యాధికారులు ఇస్తియానాథ్ అలీ, సబాపర్వీన్, మెడికల్ ఆఫీసర్ మానస, ఫార్మసిస్ట్ దీప, హెల్త్ సూపర్‌వైజర్ మల్లెపూల మౌనిక, ఏఎన్ఎం విజయరాణి, సావిత్రి పాల్గొన్నారు.

జీపీ పాలకవర్గ సభ్యులకు సన్మానం





సుద్దపల్లిలో సర్పంచ్ రూపసతీశ్‌రెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు, గుండారంలో..

డిచ్‌పల్లి: ఐదేళ్ల గ్రామాభివృద్ధికి కృషి చేసి గురువారంతో పదవీ కాలం పూర్తి చేసుకున్న పంచాయతీ పాలకవర్గ సభ్యులను సుద్దపల్లి వీడీసీ సభ్యులు, యూత్ సభ్యులు శుక్రవారం సన్మానించారు. మాజీ సర్పంచ్ పానుగంటి రూప సతీష్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంగారాం, వార్డు సభ్యులను శాలువా, పూలమాల, మెమెంటోతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎంబడి సంతోషం, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, వీడీసీ సభ్యులు, యూత్ నాయకులు క్రాంతి, వినోద్‌రెడ్డి, మహేందర్, అరవింద్ గౌడ్, రాకేష్ పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్: మండంలోని గుండారంలో మాజీ సర్పంచ్ లక్ష్మణ్ రావు, మాజీ ఉప సర్పంచ్ శంకర్‌రెడ్డి, వార్డు సభ్యులను వీడీసీ సభ్యులు, ప్రజలు శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బోలేంక సుమలత గోపాల్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ దాసరి శ్రీధర్, అంకాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ముత్తెన్న, సుధాకర్

ఖలీల్‌వాడి : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల, మతతత్వ విధానాలను అవలంబిస్తుందని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం ముత్తెన్న ఎం సుధాకర్ అన్నారు. శుక్రవారం నగరంలోని కోటగల్లీలో వారు మాట్లాడారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్, కిషన్, మురళి, విఠల్, కిరణ్, మనోజ్ పాల్గొన్నారు.

పాఠశాల వార్షికోత్సవం



నిజామాబాద్ అర్బన్ : మంచి విద్యతోనే మంచి భవిష్యత్ ఉంటుందని మేయర్ నీతూకిరణ్ అన్నారు. నగరంలోని కేసీఆర్ కాలనీలో వివేకానంద హై స్కూల్ వార్షికోత్సం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో విద్యార్థులు ప్రతిభ చాటాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాఠశాల కరస్పాండెంట్ నరేందర్ గౌడ్ పాల్గొన్నారు.

డిస్ట్రిబ్యూటరీ కాలువల్లో పూడికతీత

వర్ని: కాలువల్లో పూడిక పేరుకుపోయి సాగునీరు అందకపోవడంతో రైతులు స్వచ్ఛందంగా శ్రమదానం చేసి పూడిక తీయించారు. శుక్రవారం నిజాంసాగర్ ప్రధాన డిస్ట్రిబ్యూటరీ కాలువల(32, 33, 35)లో సుమారు మూడు కిలోమీటర్ల మేర పేరుకుపోయిన చెత్తాచెదారం, మట్టి పూడికలను జేసీబీ సహాయంతో శుభ్రం చేశారు. కాలువలో పూడిక చేరి ఆయకట్టు కింద పంటలు, చెరువులకు సాగునీరు అందడం లేదని ఇరిగేషన్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా స్పందించకపోవడంతో రైతులు ఏకమై పూడికతీత పనులను చేపట్టారు. రుద్రూర్ గ్రామ రైతులు కోడె సుభాష్, కర్క అశోక్, బొట్టే గజేందర్, కన్నే రవి, పార్వతీ ప్రవీణ్, సంతోష్ పాల్గొన్నారు.

తహసీల్ కార్యాలయం సందర్శన

వేల్పూర్: వేల్పూర్ తహసీల్ కార్యాలయాన్ని ఆర్మూర్ ఆర్డీవో రవికుమార్ శుక్రవారం సందర్శించారు. మండలంలోని లక్కోర, పడగల్, అంక్సాపూర్, కుకునూర్ గ్రామాల మీదుగా చేపట్టిన 63 నంబరు జాతీయ రహదారి విస్తరణ సర్వేను ఆయన పరిశీలించారు. ఏయే గ్రామాల సర్వే నంబర్ల భూముల నుంచి రహదారి విస్తరణ జరుగుతుంది.. ఎంత విస్తీర్ణంలో భూములు రహదారికి అవసరమవుతున్నాయి అని తెలుసుకున్నారు. మండలంలో రెవెన్యూ సమస్యలపై తహసీల్దార్ నాగార్జునతో చర్చించారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	25	50	గాజరుగడ్డ	45	60
బెండకాయ	60	80	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	50	80	దోసకాయ	20	40
దొండకాయ	45	60	ఆలుగడ్డ	15	30
బీర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	60	80	గోబిపువ్వు	20	40
వంకాయ	25	50	బీట్‌రూట్	25	50
పాలకూర	10	20	కరివేపాకు	60	80
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	30	50
పుదీనా	40	60	చిక్కుడుకాయ	30	60
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,600	వెండి (కిలో)	76,000
22 క్యారెట్స్	59,570		

– నిజామాబాద్ బిజినెస్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా పిషియన్)

స్క్రీన్-1	అంబాజీపేట మ్యారేజి బ్యాండు (తెలుగు) - 10.30, 1.30, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	ధీర (తెలుగు) 10.45, 7.20, గేమ్ ఆన్ (తెలుగు) 1.25, హ్యాపీ ఎండింగ్ (తెలుగు) 4.30, బూట్‌కట్ బాలరాజు (తెలుగు) 10.20
స్క్రీన్-3	హనుమాన్ (తెలుగు) - 1.30, 4.30, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	అంబాజీపేట మ్యారేజి బ్యాండు (తెలుగు) - 12.20, 6.50, ఫైటర్ (హిందీ) -3డీ- 3.15, 9.45
స్క్రీన్-2	హనుమాన్(హిందీ) -3.20, 6.40, 10.00, ఫైటర్ (హిందీ) -3డీ- 11.15
స్క్రీన్-3	ఆర్గిలీ (ఇంగ్లిష్) - 11.00, 7.45, గేమ్ ఆన్ (తెలుగు) 2.05, అంబాజీపేట మ్యారేజి బ్యాండు (తెలుగు)-10.40
స్క్రీన్-4	కిస్మత్ (తెలుగు) 10.10, 7.15, బూట్‌కట్ బాలరాజు (తెలుగు) - 1.00 హ్యాపీ ఎండింగ్ (తెలుగు) - 4.05, ధీర (తెలుగు) - 10.05
దేవి	హనుమాన్ (తెలుగు)
నటరాజ్	కిస్మత్ (తెలుగు)
లలితామహల్	గుంటూరు కారం (తెలుగు)
విజయ్	అంబాజీపేట మ్యారేజి బ్యాండు (తెలుగు)

బకాయిలు చెల్లించకపోతే దుకాణాలు సీజ్



తాళం వేస్తున్న మున్సిపల్ అధికారులు

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ మున్సిపల్ పరిధిలోని దుకాణ సముదాయాల వ్యాపారులు బకాయి పడ్డ ఆస్తి పన్నును తక్షణమే చెల్లించాలని, లేని పక్షంలో దుకాణాలను సీజ్ చేస్తామని మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ హెచ్చరించారు. శుక్రవారం బల్దియా అధికారులు పన్ను బకాయిలు చెల్లించలేదనే కారణంతో పట్టణంలోని అనీల్ టాకీస్ రోడ్డులో గల 11 దుకాణాలకు తాళం వేశారు. ఈ 11 దుకాణదారులు రూ.10 లక్షల వరకు చెల్లించాల్సి ఉందని తెలిపారు. పన్ను చెల్లించి పురపాలక అభివృద్ధికి పాటు పడాలని కోరారు.

'సీఎంకు క్షమాపణ చెప్పాలి'



ఖలీల్‌వాడి: సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే కుర్రు సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలని తెలంగాణ ఎరుకల, గిరిజన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోనేరు సాయికుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో ఆయన మాట్లాడారు. కుర్రు సత్యనారాయణ పదవుల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రొఫెసర్ కోదండరాంపై ఇష్టారీతిగా మాట్లాడటం సరి కాదన్నారు. ఈ సమావేశంలో సుభాష్ జాదవ్ తదితరులు ఉన్నారు.

పల్లెకు పోదాం అభియాన్ వర్క్‌షాప్



బోధన్‌టౌన్: బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం బోధన్‌లో పల్లెకు పోదాం అభియాన్ వర్క్‌షాప్ కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడ్లూరి శ్రీనివాస్, వడ్డి మోహన్ రెడ్డి మాట్లాడారు. పల్లెకు పోదాం అభియాన్ వర్క్‌షాప్‌పై నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. పల్లెకు పాదాం అభియాన్ కన్వీనర్ స్వామి యాదవ్, మండల అధ్యక్షుడు మనోహర్, ప్రవీణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు లచ్చప్ప, పోశెట్టి, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇన్‌చార్జీలు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

రుద్రూర్: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మండల ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ సూచించారు. కోటగిరిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని శుక్రవారం ఆరోగ్య సిబ్బందితో కల్సి సందర్శించారు. విద్యార్థులకు కుష్టు వ్యాధి గురించి అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ చేయించారు. వ్యాధి లక్షణాలు, నివారణ చికిత్స అందరికి తెలిసి ఉండాలన్నారు. ఈ నెల 12న విద్యార్థులు అందరు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని సూచించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

రెంజల్: రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఆదర్శ పాఠశాల విద్యార్థిని మాలతి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ బలరాం, పీడీ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఉమ్మడి జిల్లాలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ -17 వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో మాలతి మొదటి స్థానంలో నిలిచిందని చెప్పారు. రాష్ట్ర స్థాయి పోటీలు శనివారం నుంచి కరీంనగర్‌లో జరగనున్నాయి.